క్లుప్తంగా

17న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ

జఫర్‌గఢ్: ఈనెల 17న జనగామ పట్టణంలో నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాయిని రామస్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. నాయకులు సముద్రాల ఎల్లయ్య, పిన్నింటి నర్సింహరాములు, తాటికాయల శోభన్‌బాబు, గాదె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చాక్‌పీస్‌పై భరతమాత చిత్రం







గణేష్

స్టేషన్‌ఘన్‌పూర్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘన్‌పూర్‌కు చెందిన యువకుడు మునిగెల గణేష్ చాక్‌పీస్‌పై భరతమాత, పెన్సిల్ లిడ్‌పై జాతీయ జెండా చిత్రాలను చెక్కి దేశభక్తిని చాటుకున్నాడు. స్థానిక పండ్ల వ్యాపారి మునిగెల వెంకన్న కుమారుడు గణేష్ పాఠశాల స్థాయి నుంచే చాక్‌పీస్ ముక్కలపై వివిధ కళాకృతులను చెక్కడం అలవాటు చేసుకున్నాడు. గతంలో చాక్‌పీస్‌లపై బతుకమ్మ, విఘ్నేశ్వరుడు, తామరపువ్వు, వివిధ దేవుళ్ల ఆకృతులను ఆవిష్కరించాడు. ప్రస్తుతం హనుమకొండలో ఎంఫార్మసీ చదువుతున్నాడు. గణేష్ ప్రతిభకు చూసి స్థానికులు అభినందిస్తున్నారు.

నక్కపాక్కల తండాను జీపీ చేయండి

జనగామ: రఘునాథపల్లి మండలంలోని నక్కపాక్కల తండాను గ్రామ పంచాయతీ చేయాలని కోరుతూ తండా వాసులు సోమవారం కలెక్టర్ సీహెచ్ శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు. పాత జీపీ మండెలగూడెంలో ఉన్న సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఉండేవి కావన్నారు. నూతన గ్రామ పంచాయతీ చేసిన తర్వాత సమస్యలు తీవ్ర మవుతున్నాయన్నారు. జీపీగా చేసి, తమ కష్టాలకు పరిష్కారం చూపించాలని కోరారు. రమేష్, ఈర్య నాయక్, రాజ్ కుమార్, నర్సింహ, రాజు, కళ్యాణ్, సాయి విజయ్ ఉన్నారు.

దరఖాస్తుల పరిశీలన

బచ్చన్నపేట: అన్ని గ్రామాల్లో గృహలక్ష్మి పథకం దరఖాస్తులను గడపగడపకు వెళ్లి పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారు. దరఖాస్తులో పేర్కొన్న అంశాలపై వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సర్వేలో అసలైన లబ్ధిదారులను గుర్తిస్తామని ఎంపీడీఓ రఘురామకృష్ణ తెలిపారు.

పాలకుర్తి: మండలంలో గృహలక్ష్మి పథకానికి ఆశవాహులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు 3,378 దరఖాస్తుల పరిశీలన చేస్తున్నట్లు ఎంపీడీఓ అశోక్‌కుమార్ తెలిపారు.

పడమటి కేశ్వాపూర్‌కు బస్సు సర్వీస్ ప్రారంభం

బచ్చన్నపేట: మండలంలోని పడమటి కేశ్వాపూర్ గ్రామానికి నూతన బస్సు సర్వీస్‌ను వేసినట్లు సర్పంచ్ గిద్దెల రమేష్ తెలిపారు. సోమవారం జనగామ డిపో నుంచి బచ్చన్నపేట మీదుగా చేర్యాల పట్టణానికి వెళ్లే నూతన బస్సు సర్వీస్‌ను జనగామ ఆర్టీసీ డిపో వారు ప్రారంభించారు. నూతనంగా గ్రామానికి వచ్చిన బస్సుకు పూజ నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. అలాగే పలువురు నాయకులను, గ్రామ సర్పంచ్‌ను సన్మానించారు.

టీడీపీ భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధిగా శ్రీధర్



జనగామ: టీడీపీ భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధిగా సీసీ శ్రీధర్‌ను నియమించారు. జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీష్ సూచనల మేరకు భువనగిరి పార్లమెంటు అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచారి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

'సోషల్‌మీడియా'ను పటిష్టం చేయాలి

చిల్పూరు: రానున్న ఎన్నికల వరకు కడియం యువసేన సోషల్ మీడియాను గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేయాలని సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాలులో సోమవారం కడియం యువసేన మండల అధ్యక్షుడు ఇల్లందుల విజయ్ అధ్యక్షతన మండల సోషల్ మీడియా సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడారు. కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు నాగరాజు, అశోక్, సంపత్, శ్రీకాంత్, రాజు, డిష్‌వెంకన్న పాల్గొన్నారు.

మూడో ఆర్థిక శక్తిగా భారత్



తరిగొప్పుల: మాట్లాడుతున్న బేజాడీ బీరప్ప



బచ్చన్నపేట: జాతీయ జెండాలను ప్రదర్శిస్తున్న సోమిరెడ్డి తదితరులు

తరిగొప్పుల: ప్రధాని నరేంద్ర మోదీ పాలనతోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక దేశంగా భారత్ ఎదిగిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రం, దేశం నుంచి కుటుంబపాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి కోసం యువత ముందడుగు వేయాలని సూచించారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వీరకుమార్, రాంనర్సింహారెడ్డి, సాంబారి రవి, అల్‌పతి నాయక్, దరావత్ రాజు నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేశ సమైక్యతే ముఖ్యం

నర్మెట: ప్రతీ ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని, దేశ సమైక్యతే ముఖ్యమని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మువ్వన్నెల జెండాతో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం శ్రేణులు జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. అనిల్ కుమార్, నవీన్, అఫ్జల్, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురాలి

బచ్చన్నపేట: ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురాలని, ప్రతీ ఒక్కరు దేశ భక్తిని చాటుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో జాతీయ జెండాలను పలువురికి పంపిణీ చేసి మాట్లాడారు. జూకంటి గణేష్, గద్ద రాజు, నరేష్‌గౌడ్, అచ్చయ్య, కనకరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తిరంగా జెండాను ఎగురవేయాలి

రఘునాథపల్లి: స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఇంటిపై తిరంగా జెండాను ఎగురవేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని నిడిగొండలో ఆయన జాతీయ జెండాలను పంపిణీ చేశారు. నాయకులు ప్రభాకర్, రవి, శ్రీహరి, బాలస్వామి, యాదగిరి, అరవింద్, గీత పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ విస్తరణకు అన్నివర్గాలను స్వాగతిస్తాం

● మంత్రి దయాకర్‌రావు



మంత్రి సమక్షంలో చేరిన కామారెడ్డిగూడెం ఎంపీటీసీ జాకీర్ తదితరులు

దేవరుప్పుల: బీఆర్‌ఎస్ విస్తరణకు అన్ని వర్గాల ప్రజలను స్వాగతిస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా పర్వతగిరిలోని మంత్రి స్వగృహంలో దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం కాంగ్రెస్ ఎంపీటీసీ సభ్యుడు మహమ్మద్ జాకీర్ హుస్సేన్, పార్టీ గ్రామ అధ్యక్షుడు పులిపంపుల భాస్కర్, యువజన నాయకుడు ఎండీ.మేహర్ బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సాధనకు సీఎం కేసీఆర్‌కు నీరాజనం పలికిన మాదిరిగా దేశరాజకీయాల్లో కీలక పాత్రపోషించేందుకు మన ప్రాంత ప్రజల సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్, రవి, సమన్వయకర్తలు ఈదునూరి నర్సింహారెడ్డి, పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేషం, యేల సోమసుందర్, సర్పంచ్ వర్రె మధు, వర్రె ఎర్రయ్య పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. జాకీర్ హుస్సేన్ బీఆర్‌ఎస్‌లో చేరడాన్ని హర్షిస్తూ కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, మన్‌పహాడ్ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎల్లబోయిన గిరియాదవ్, బిళ్ల యాదవరెడ్డి, తాటిపెల్లి మహేష్, ఎల్లబోయిన యాకయ్య, కోనేటి నర్సయ్య, మొలుగూరి సోమనర్సయ్య, దుర్గరాజు తదితరులు పాల్గొన్నారు.

'సెయింట్ పాల్స్'లో సృజనాత్మక పోటీలు



భారతదేశ చిత్రపటం ఆకారంలో విద్యార్థులు

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్క్ వద్ద గల సెయింట్ పాల్స్ హై స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు సోమవారం సృజనాత్మక పోటీలు నిర్వహించారు. 1 నుంచి 10 తరగతి విద్యార్థులు వారి స్థాయికి తగినట్టు జాతీయ జెండాల తయారీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జాతీయ సమైక్యతకు దేశభక్తి పెంపొందేలా పాఠశాలలో భారతదేశ చిత్రపటం ఆకారంలో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోసఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

బచ్చన్నపేట: మండల కేంద్రానికి ఎస్సైగా వచ్చిన కంకల సతీష్ కుమార్‌ను పలువురు నాయకులు సోమవారం శాలువాలతో సన్మానించి స్వీట్ తినిపించారు. లా అండ్ ఆర్డర్‌పై తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ బేజాడి సిద్దులు, సర్పంచ్‌లు మీస అయిలుమల్లు, సుంకె లక్ష్మి, ఉప సర్పంచ్ బియ్య అశోక్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు జంగిడి సిద్దులు, జీఎంపీఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే నాయకత్వ లక్షణాలు

దేవరుప్పుల: క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసంతోపాటు నాయకత్వ లక్షణాలు వస్తాయని ఆదర్శ యువమండలి అధ్యక్షుడు చంద్రగిరి సంపత్ సూచించారు. సోమవారం మండలంలోని పెద్దమడూరులో ఆదర్శ యువమండలి సభ్యులు కొమ్ము కృష్ణ, వర్రె మహేష్, పచ్చిమట్ల అన్వేష్, మలిపెద్ది ఉమేష్ జోగు మధు వరికుప్పల మహేష్. వార్డ్ మెంబర్ బబ్బూరి సత్తయ్యల స్మారకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో ఆయన మాట్లాడారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న రాంబాబు

రఘునాథపల్లి: ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా రైతుబంధు సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో కడియం యువసేన ఆధ్వర్యంలో వడ్లకొండ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన సోషల్ మీడియా వారియర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో గులాబీ జెండా ఎగురేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు ప్రకాష్‌రెడ్డి, లోనె శ్రవణ్‌కుమార్, వెంకటేష్‌యాదవ్, చెంచు రమేష్, బెజ్జంకి వెంకట్‌రెడ్డి, బొంగు ఐలయ్య, మైలారపు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుల పట్టాభిషేక మహోత్సవం



పాఠశాల కెప్టెన్లతో యాజమాన్యం

జనగామ: జిల్లా కేంద్రం హైదరాబాద్ రోడ్ సేయింట్ మెరీస్ పాఠశాలలో ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకుల పట్టాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తుమ్మ ఉదయ్ భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలోనే చిన్నారులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్నారు. చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతో పాటు క్రమశిక్షణ, వినయ విధేయతలు అబ్బుతాయన్నారు. పాఠశాల కెప్టెన్‌గా ఏనుగుల జీవన్, వైస్ కెప్టెన్‌గా మంజే శృతి, స్పోర్ట్స్ కెప్టెన్‌గా బానోత్ చరణ్, వైస్ కెప్టెన్‌గా గాజులపాటి వర్ష ఎన్నికయ్యారు. ఎన్నికైన విద్యార్థి నాయకులచే పాఠశాల నియమ, నిబంధనలతో కూడిన ప్రతిజ్ఞతో ప్రమాణ స్వీకారం చేయించారు.

పిల్లలకు స్వర్ణ ప్రాశం పంపిణీ



స్వర్ణప్రాశ శిబిరాన్ని ప్రారంభిస్తున్న అంజిరెడ్డి

జనగామ: పుష్యమి నక్షత్రం పర్వదినం, చరక జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రం హైదరాబాద్ రోడ్డులోని వేద ఆయుర్వేదిక్ పంచకర్మ, వెల్‌నెస్ సెంటర్‌లో సోమవారం 0 నుంచి 16 ఏళ్ల పిల్లలకు ఉచితంగా స్వర్ణ ప్రాశం లిక్విడ్‌ను పంపిణీ చేశారు. ఆస్పత్రి డాక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 150 మంది పిల్లలకు స్వర్ణ ప్రాశం వేసి మాట్లాడారు. మొట్టమొదటి ఆయుర్వేదిక్ ఫిజీషియన్ చరకుడు జయంతి సందర్భంగా పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వర్ణప్రాశం శిబిరం నిర్వహించామన్నారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. పిల్లల్లో కండరాల పటిష్టత, మేధోశక్తి, జీర్ణశక్తి, చర్మకాంతిని పెంపొందిస్తుందన్నారు. అన్ని రకాల అలర్జీల నుంచి రక్షించడంతో పాటు ఎదుగుదలలో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం చరకుని ఫొటోలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, పట్టణ ప్రజలు ఉన్నారు.

19న 'కొమ్మూరి' ప్రమాణ స్వీకారోత్సవం



నినాదాలు చేస్తున్న నాయకులు

జనగామ: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం ఈనెల 19న నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా ముఖ్య నాయకులు సర్వల నర్సింగరావు, కొత్త కరుణాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్‌యాదవ్, దూడల సిద్దయ్య, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, లింగాల నర్సిరెడ్డి, ఎంపీటీసీ బాలరాజు తెలిపారు. స్థానిక గాయత్రి గార్డెన్‌లో సోమవారం జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 17న జరగాల్సిన ఈ కార్యక్రమం అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందన్నారు. కొమ్మూరికి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నాయకులు దాసరి శేఖర్, గుండా శ్రీధర్‌రెడ్డి, బైర గోని చంద్రం, నరేందర్, నగేష్, ప్రసాద్, బిక్షపతి, రజినీకాంత్, రాజశేఖర్, బన్సిలాల్, ప్రభాకర్, విజయ్ తదితరులు ఉన్నారు.

సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలి



దుకాణాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

దేవరుప్పుల: విద్యార్థి దశ నుంచి సేవాదృక్పథం అలవర్చుకుంటే తమ పరిసరాల అభివృద్ధికి దోహదం అవడం అనివార్యమని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. సోమవారం మండలంలోని సీతారాంపురంలోని చౌడబోయిన కరుణాకర్ అనే దివ్యాంగుడికి జీవనోపాధి కల్పన కోసం బాలయేసు ఇంగ్లిష్ మీడియం దేవరుప్పుల హైస్కూల్ విద్యార్థులు రూ.లక్ష విరాళం సేకరించగా ప్రజాప్రతినిధులు కూరగాయాల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దివ్యాంగుడి సంక్షేమం కోసం విద్యార్థుల తోడ్పాటును అభినందించారు. సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, ఉపసర్పంచ్ యాకుబ్‌పాషా, ఫాదర్ దీలీప్‌కుమార్, శ్రవణ్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు, ఉపాధ్యాయులు ఖాజా, అనిత, సరిత పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షిస్తాం..



ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్: అభివృద్ధి చెందిన భారతదేశంలో తమవంతు పాత్రను పోషిస్తామని, మొక్కలను నాటి సంరక్షిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యోత్సవాల సందర్భంగా 'మేరీ మాటి మేరా దేశ్' కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇప్పగూడెంలో ఫీల్డ్ అసిస్టెంట్ మందపురం కవితఎల్లగౌడ్ ఆధ్వర్యంలో 75 సంఖ్య ఆకారంలో 75 మొక్కలను నాటారు.

వంగాలపల్లిలో..

చిల్పూరు: మండలంలోని వంగాలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం 'మేరీ మాటి.. మేరీ దేశ్' కార్యక్రమంలో భాగంగా 75 మొక్కలతో సర్కిల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జాన్‌సుందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ ఆరూరి ప్రణితప్రదీప్ మాటాడారు. వర్కింగ్ మేట్ చిట్యాల సుధాకర్, ఈజీఎస్ సిబ్బంది, వాచర్లు ఎల్ల లలిత, అర్కాల సాంబలక్ష్మి, ఎండీ సఫియా, అన్నమ్మ, ప్రశాంత్, సమత ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కొడకండ్ల: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలకేంద్రానికి చెందిన దామెర నరేష్ కుటుంబసభ్యులకు రామప్ప క్రికెట్ క్లబ్ తరుపున రూ.6 వేల ఆర్థికసాయం మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి సోమవారం అందజేశారు. నిరుపేద వైశ్య కుటుంబానికి చెందిన నరేష్ ఆకస్మిక మృతితో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితికి చేరుకోగా ఆర్‌సీసీ సభ్యులు తమవంతుగా సాయం అందజేశారు. రవీందర్, నవీన్, కుమార్‌గౌడ్, వెంకన్న ఉన్నారు.

ధర్మాపురంలో..

దేవరుప్పుల: మండల కేంద్రంతోపాటు ధర్మాపురంలో ఎడవెల్లి కౌసల్య, ముత్యాల కనకమ్మలు మృతి చెందారు. కాగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. నాయకులు నవీన్ రెడ్డి, తిరుపతి నాయక్, గుంటి అజయ్, గణేష్, ఎల్.రాజు యాదవ్, రాజోజు నరసింహా చారి పాల్గొన్నారు.

వడ్లకొండలో..

జనగామ రూరల్: వడ్లకొండలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను ఉసవేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ట్రస్ట్ ప్రతినిధి కాయిదపురం రాంచంద్రారెడ్డి, రాజిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు రూ.3వేల ఆర్థికసాయం, 50 కిలోల బియ్యం అదజేశారు.

తాటికొండకు 'వైకుంఠ రథం'



వైకుంఠ రథం వద్ద పూజ చేస్తున్న వైస్ ఎంపీపీ

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి తన తండ్రి ప్రతాప్‌రెడ్డి జ్ఞాపకార్థం స్వగ్రామమైన తాటికొండకు సొంత ఖర్చులు రూ.2.5లక్షలతో చేయించిన వైకుంఠ రథాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వైకుంఠ రథానికి ప్రత్యేక పూజలు చేయించారు. ఉప సర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అరెస్టులు అప్రజాస్వామికం



చిల్పూరు: పోలీసుల అదుపులో నాయకులు

సాక్షి నెట్‌వర్క్: ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. వరంగల్ మున్సిపల్ కార్యాలయ ముట్టడికి వెళ్ళనున్న కాంగ్రెస్ శ్రేణులను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకుని స్థానిక స్టేషన్లకు తరలించారు. తిరిగి సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అరాచక పాలనను ప్రజలు అంతమొందిస్తారని కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో గడ్డమీది సురేష్, నాయకులు మామిడాల యాదవరెడ్డి, దేవి తిరుపతిరెడ్డి, ఇల్లందుల యాదగిరి, రాజయ్య, తౌటి సునీల్, ప్రజ్ఞాపురం శ్రీధర్, బండి అశోక్, చింత ఎల్లయ్య, కొలిపాక సతీష్, మేకల మల్లేశం, నిడిగొండ శ్రీనివాస్, దిడ్డిగ రమేష్, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, రవిగౌడ్, కావటి భాస్కర్‌యాదవ్ ఉన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత



తరిగొప్పుల: రాబిన్‌హుడ్ ఆర్మీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సుభిక్ష ఆగ్రీ ఫౌండేషన్ సహకారంతో సోమవారం మండలంలోని పలు గ్రామాలలోని నిరుపేదకు నిత్యావసర సరుకులు అందజేశారు. 40 మంది నిరుపేద మహిళలకు ఒక్కొక్కరికి 10 కేజీల బియ్యం, 3 కేజీల గోదుమ పిండి, 2 కేజీల కంది పప్పు చొప్పున అందజేశారు. ఆర్గనైజేషన్ సభ్యులు రెబ్బ సాయికిరణ్, పట్వారీ రాజేష్, కక్కిరేణి శ్రావణ్, మురళీకృష్ణ యాదవ్, చైతన్య, సాగరిక, ఉమేష్‌రెడ్డి ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఘన్‌పూర్ లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ ఆమంచ మధుసూదన్ అన్నారు. ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా మధుసూదన్ వ్యవసాయ క్షేత్రంలో మొక్కలను నాటారు.

ఎన్నిక

దేవరుప్పుల: బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా మాధాపురం గ్రామానికి చెందిన ధరావత్ రామ్‌సింగ్‌ను మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు.

'ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయిస్తున్న సీఎం కేసీఆర్'

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పోలీసులచే అక్రమ అరెస్టులు చేయిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయిస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. డివిజన్ కేంద్రంలో ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడారు. శిరీష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


ప్రత్యేక కార్యాచరణతో పార్టీ కార్యక్రమాలు

దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పూర్వ వైభవం కోసం ప్రత్యేక కార్యాచరణతో పార్టీ కార్యక్రమాలు త్వరలో ప్రారంభిస్తామని హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని బలపరుస్తూ సింగరాజుపల్లికి చెందిన ఇప్ప పృథ్వీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తొర్రూరులో కలిశారు.

కనీస వేతనం ఇవ్వాలి

జనగామ రూరల్: ఏళ్ల తరబడి పాఠశాలల్లో సేవలు అందిస్తున్న స్వీపర్ల సమస్యలు పరిష్కరించడంతోపాటు వారికి కనీస వేతనం చెల్లించాలని తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయం వద్ద సోమవారం పాఠశాల స్వీపర్లు అర్ధనగ్న ప్రదర్శనతో దీక్షలను కొనసాగించారు.

శతాధిక వృద్ధుడు యాకూబ్‌రెడ్డి మృతి



యాకూబ్‌రెడ్డి (ఫైల్)

జనగామ: పట్టణంలోని గీతానగర్‌కు చెందిన శతాధిక వృద్ధుడు, వడ్లకొండ పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి తండ్రి యాకూబ్‌రెడ్డి(101) సోమవారం రాత్రి మృతి చెందారు. వందేళ్లు దాటినా ఆరోగ్యంగా ఉన్న యాకూబ్‌రెడ్డి ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడికి ముగ్గురు సంతానం ఉన్నారు. కాంగ్రెస్‌తో పాటు పలుపార్టీల నాయకులు, కాలనీ వాసులు, ప్రముఖులు, అన్ని వర్గాల ప్రజలు యాకూబ్‌రెడ్డికి నివాళులర్పించి కుమారుడు మల్లారెడ్డిని ఓదార్చారు.